విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి
శనివారం 01 నవంబరు 2025 8 పేజీలు

కార్మికవర్గ గొంతుక ఏఐటీయూసీ

ఉభయగోదావరి జిల్లాల్లో ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

ఏలూరులో

తణుకులో

రాజమండ్రిలో

విశాలాంధ్ర - ఏలూరు : కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక గొంతుకగా ఏఐటీయూసీ నిలుస్తుందని సీపీఐ సీనియర్ నాయకులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు. ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం ఉభయగోదావరి జిల్లాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. పలు ప్రాంతాల్లో పతాకావిష్కరణలు చేశారు. ఏలూరు 16వ డివిజన్‌లో సీపీఐ సీని యర్ నాయకులు డేగా ప్రభాకర్, ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ వద్ద అధ్య క్షులు తమ్మిశెట్టి రమణయ్య, ఏరియా కార్యాలయం వద్ద డేగా ప్రభాకర్ ఏఐటీ యూసీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో కార్మిక సంఘాల నిర్మాణానికి దిశ నిర్దేశం చేసింది ఏఐటీయూసీ అన్నారు. దేశంలో ఏఐటీయూసీ ఆవిర్భవించి 105 సంవత్సరాలు పూర్తి చేసుకుని 106వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కులాలకు మతాలకు అతీతంగా కార్మికులందరూ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించుకుంటున్నారని తెలిపారు. దేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని, ఆనాటికే దేశంలో స్వాతంత్ర్య ఉద్యమం ఉధృతంగా జరుగు తున్న నేపథ్యంలో కార్మికులు 16 గంటల నుండి 18 గంటల పని, పనికి తగిన వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని వారి పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతూ వారందరినీ సంఘటితపరిచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వామ్యం చేసిన మిగతా 2లో..

అమలాపురంలో

కాకినాడలో

పునరావాస కేంద్రాల్లో వసతులు

కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : మొంథా తుపాను రక్షణ, సహాయక చర్యల్లో భాగంగా కాకినాడ జిల్లాలోని తీర, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని వసతులు కల్పించామని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్ అమరావతి నుండి కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో మొంథా తుపాను అనంతరం చేపట్టిన సహాయ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సహాయం

పునరావాస కార్యక్రమాలు చేపట్టడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మొంథా తుఫాన్ ప్రభావం ఉన్న కుటుంబాలకు బాధితులకు నిత్యవసర వస్తువులు, నగదు పంపిణీ పై జిల్లా అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కాకినాడ జిల్లాలో తుపానులో చేపట్టిన కార్యక్రమాలు, అనంతరం చేపట్టిన సహాయక కార్యక్రమాలు గురించి ఉప ముఖ్య మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో మొంథా తుపాను ప్రభావానికి జిల్లాలో 21 మండలాల్లోని 68 గ్రామాలు, 7 పట్టణ ఆవాసాల్లో మొత్తం 434 పునరావాస కేంద్రాల ఏర్పాటుకు సిద్ధం చేసి 97 కేంద్రాలను తెరిచామని, మిగతా 3లో..

తుపాను బాధితులను ఆదుకుంటాం

కలెక్టర్ మహేష్ కుమార్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

విశాలాంధ్ర - మామిడికుదురు : మొంథా తుపాను బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం మండల పరిధిలోని లూటుకుర్రు గ్రామంలో మొంథా తుఫాన్ బాధిత కుటుం బాల వారికి నిత్యావసర రాల పంపిణీ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల తుపాను ప్రభావాన్ని ఎదుర్కొని నష్టాలను నివారించగలిగారన్నారు. ఇన్ని జాగ్రత్త చర్యలు పాటించినప్పటికీ దురదృష్టవశాత్తు తాడిచెట్టు పడి గూడపల్లి వీరవేణి చనిపోవడం బాధాకరమన్నారు. మాకనపాలెంలో ఆమె చిత్రపటానికి వారు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని స్థానిక శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కిలో పంచదార, కిలో కందిపప్పు, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళాదుంపలు, ఒక లీటర్ పామాయిల్ నూనె, ఉచితంగా అందించినట్టు తెలిపారు. ఆర్థిక సహాయం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ.3000, ఒంటరి వ్యక్తులకు రూ.1000 చొప్పున పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అందించడం ఒక సామాజిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కొత్త మాధవి, తహసీల్దార్ సునీల్ కుమార్, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర -భీమవరం: కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం రూరల్ మండలం గూట్లపాడు శివారు, కొత్తపూసలమర్రు, దొంగపిండి, నాగిడి పాలెం, తోకతిప్ప ప్రాంతాల్లో అధిక వర్షాలకు ఉప్పుటేరు బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికుల నుండి సమస్యలను, ముంపు కారణాలను, పరిష్కార మార్గాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ పర్యటించిన గ్రామాల్లో

ప్రధానంగా ఉప్పుటేరు బ్యాక్ వాటర్ కారణంగా కొద్దిపాటి వర్షానికే తమ నివాస ప్రాంతాల చుట్టూ నీరు చేరుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగడానికి మంచి నీళ్లు రావడంలేదని, వచ్చినా అవి కనీసం వాడుకోవడానికి కూడా వీలు కాని విధంగా ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ తొలుత గూట్లపాడు శివారు కోతిమొగ డ్రైన్ వద్ద వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. కోతిమొగ డ్రైన్ ఆనుకుని ఆక్రమణ కారణంగా డ్రైన్ సాఫీగా నీటిపారుదల లేదని దీని కారణంగా ఈ ప్రాంతమంతా నీటి ముంపునకు గురవుతుందని స్థానికులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ దీనిపై వెంటనే స్పందిస్తూ మిగతా 4లో..

కార్మికవర్గ గొంతుక ఏఐటీయూసీ

(1వ పేజీ తరువాయి)

గొప్ప కార్మిక సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. మోతిలాల్ నెహ్రూ, లాలా లజపతిరాయ్, ఎస్ఏ.డాంగే, శింగార్ వేల్ చెట్టియార్ వంటి జాతీయ నాయకత్వం కార్మికుల పక్షాన నిలబడి వారికి హక్కులు సాధించడం కోసం పోరాడుతూ,ఈ కార్మిక సంఘాలను ఏర్పాటు చేయ దానికి పెద్ద ఎత్తున కృషి చేశారని తెలిపారు. కార్మికులను సంఘటితపరచి దేశంలో సంఘాలు ఎలా పెట్టుకోవాలో నేర్పిన సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. ఆ స్ఫూర్తితోనే దేశంలో అనేక సంఘాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. అనేకమంది నాయకుల రక్తతర్పణలతో, ప్రాణత్యాగాలతో దేశంలోని కార్మికులకు 44 చట్టాలను సాధించి పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క కలం పోటుతో కార్మిక హక్కులను హరిస్తూ నాలుగు కోడ్లుగా మార్చి,కార్మిక రంగానికి తీరని ద్రోహం చేస్తుంటే దానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సహకరిస్తున్నారని విమర్శించారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి కార్మికుల రక్షణకు చట్టాలు చేయించడానికి 1920 అక్టోబర్ 31వ తేదీన ఏఐటీయుసి ఏర్పడిందని తెలిపారు.ఆనాటి నుండి కార్మిక హక్కుల రక్షణ కోసం,వారికి అనేక చట్టాలను చేయించడం కోసం ఏఐటీయూసీ నిర్విరామంగా పోరాడిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, కొండేటి బేబీ, బళ్ల కనకదుర్గారావు, ది ఏలూరు ఆటోమొబైల్ ఆల్ ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరి కేశవరావు, కార్యదర్శి బొండాడ హరినారాయణమూర్తి, అబ్దుల్ ఆసిఫ్, మరకాల సందీప్, బందారు రమేష్, బోసెట్టి పవన్ కుమార్, మేకల శివకుమార్, మోరు చెన్నకేశవ, మోరు అమర్నాథ్, 16వ డివిజన్ నందు శాఖ కార్యదర్శి కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మీ,జుజ్జువరపు సురేంద్ర, శేఖర్,ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ సభ్యులు ఆదినారాయణ, శ్రీను,ఎర్రయ్య, వేముల వెంకటేష్, లక్ష్మణ, అబ్రహం, బక్కయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో :ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ, సభ, కేక్ కటింగ్ భజంత్రీ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఏఐటీయూసీ పతాకాన్ని

ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పి. కన్నబాబు ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ అమరవీరుల స్థూపానికి సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏలూరు నగర కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.కిషోర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏఐటీయూసీ 106వ వార్షికోత్సవ సందర్భంగా తయారు చేసిన కేకును సీపీఐ సీనియర్ నాయకులు డేగా ప్రభాకర్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కార్మికులు నేడు అనుభవిస్తున్న అనేక చట్టాలను ఏఐటీయూసీ నాయకత్వంలో కార్మికులు పోరాడి సాధించుకున్నారని గుర్తు చేశారు. కార్మిక వర్గం ఆనాడు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రక్షించుకోవడానికి నేడు కార్మిక వర్గం అంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు బి. జగన్నాధ రావు, యూనియన్ నాయకులు బంగారు రాజు, శివకుమార్, బంగారు లక్ష్మీ,ఆర్జీ సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

తణుకు: దేశంలో తొలి కేంద్ర కార్మిక సంఘంగా 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ నిర్విరామంగా నిర్వహించిన కార్మికోద్యమాలు, పోరాటాల ఫలితంగానే కార్మిక హక్కులు, చట్టాలు సాధించుకున్నామని ఏఐటీయూసీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు అన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తణుకులో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 36 కార్మిక చట్టాలను నేటి నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేసి కార్మికులను తిరిగి కట్టుబానిసలను చేస్తూ కార్పొరేట్, బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. ఏఐటీయూసీ 106 సంవత్సరాల ఉద్యమ పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాల పునరుద్ధరణకు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకు సంఘటిత ఉద్యమాలకు కార్మికులు సమాయత్తం కావాలని భీమారావు పిలుపునిచ్చారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ శ్రీసత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ శ్రీ అక్కమాంబ టెక్స్ టైల్స్, ఏపీ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్,ఏపీ సీడ్స్ మహిళా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కార్మిక నాయకులు ఆట్ల వెంకట్రావు, దాకే మునలయ్య, దేవ పెద్దిరాజు, చిక్కాల దుర్గాప్రసాద్, ధర్మాని పుష్పలత, సావారపు దేవీ తదితరులు నాయకత్వం వహించారు.

ఏలూరులో : ఏలూరు పంపుల చెరువు వద్ద ఏఐటీయూసీ అనుబంధ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఏలూరు హెడ్ వాటర్ వర్క్స్ (పంపులు చెరువు) ఏఐటీయూసీ స్మారక స్తూపం వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని కార్మిక సంఘం సీనియర్

నాయకులు కడుపు కన్నయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎ. అప్పలరాజు అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ ఏలూరు జిల్లా నాయకులు పి. కిషోర్, పుప్పాల కన్నబాబు,కడుపు కన్నయ్య మాట్లాడుతూ 105 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటీయుసి భారత కార్మిక వర్గానికి అనేక హక్కులను రాయితీలను సాధించి పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి.నారాయణరావు,ఎస్ శ్రీనివాసరావు, డి.వెంకటేశ్వర రావు, ఎస్.ఎం.వి., సుబ్బారావు, కే శ్రీనివాసరావు, ఎ. రాంబాబు, అమ్ములు, రవి, బి. పెద్దిరాజు,కెవి రమణ, సిహెచ్ హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట: దశాబ్దాల పాటు ఏఐటీయూసీ నాయకత్వాన్ని, కార్మిక సంఘాలు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కాషాయ పాలకులు నాలుగు కోడ్‌లు గా మార్చి లక్షలాదిమంది కార్మికులకు తీరని ద్రోహం చేశారని ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షుడు

టీఎస్ రాజు, బి.కె.ఎం.యు, నాయకులు ఉమ్మడి లక్ష్మీ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కామవరపుకోట సెంటర్లో టీఎస్ రాజు, కొత్తూరు ముఠావర్కర్ సీనియర్ కార్యాలయం వద్ద బికేఎంయు నాయకులు గుమ్మడి లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం కొత్తూరులో జరిగిన కార్యక్రమానికి ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కోడిగంటి సోమరాజు అధ్యక్షత వహించారు. కామవరపుకోట సెంటర్లో జరిగిన ఏఐటీయుసి వార్షికోత్సవ సభకు బి కే ఎం యు మండల కార్యదర్శి జి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బివి రాఘవులు,చలమాల శ్రీనివాసరావు, మొత్తం శెట్టి శ్రీనివాసరావు, మారు బోయిన సత్యనారాయణ,మారం సత్యనారాయణ, కోతటి వెంకటేశ్వరరావు, నల్లమోతుల అప్పన్న, బి. రాజా తదితరులు పాల్గొన్నారు. కొత్తూరు ముఠా వర్కర్ సీనియర్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కోటిగంటి సోమరాజు, కార్యదర్శి నల్లమతుల కృష్ణ, యూనియన్ కమిటీ సభ్యులు ఎన్ఆర్‌సిటి శ్రీనివాసరావు, ఎన్నంశెట్టి కన్నయ్య, ఎన్నా భీమయ్య, ఎన్నంశెట్టి గంగాజలం, దుర్గాప్రసాద్, అమృతలూరు సాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : దేశంలో కార్మిక రంగాల నిర్మాణానికి దిశా నిర్దేశం చేసింది ఏఐటీయూసీ అని సీపీఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు పేర్కొన్నారు. స్థానిక ప్రధాన రహదారిపై ఉన్న వినాయకుని ఆలయం వద్ద

ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు వెలగల నాని అధ్యక్షతన ఏఐటీయూసీ 106వ ఆవిర్భవ దినోత్సవ వేడుకను ముఠా కార్మికుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయరాజు మాట్లాడుతూ కార్మికుల పక్షాన ఏఐటీయూసీ నిరంతరం అనేక పోరాటాలు కొనసాగించిందని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయక కార్యదర్శి లక్క లక్ష్మణరావు, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు బొబ్బర చిట్టిబాబు, పులపాకుల దుర్గారావు, ఎస్. గిరి, కే నాగరాజు, డి. వరప్రసాద్, ఎ. రాజశేఖర్, వెలగల రామారావు, మట్టా రామకృష్ణ, రాంబాబు, ముప్పిడి అశోక్, తోర్లపాటి అర్జున్, అయినపర్తి మహేష్, బొబ్బర రాము, ముప్పిడి గంగాధరరావు, గనియ్య, బొబ్బర రమేష్, శివ, పూసల మోజెష్, తదితరులు పాల్గొన్నారు.

ఉండి : ఏఐటీయూసీ నిర్వహించిన ఉద్యమాలు, పోరాటాల ఫలితంగానే కార్మికులకు హక్కులను, చట్టాలను సాధించుకోగలిగామని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పత్తివాడ గణపతి అన్నారు. మండలంలో ఏఐటీయూసీ సంఘ కార్యాలయం వద్ద పత్తివాడ గణపతి జెండా ఆవిష్కరించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ ఏఐటియుసి పోరాటాల ఫలితంగానే కార్మిక హక్కులను చట్టాలను సాధించుకోగలిగా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు సనపాల శ్రీనివాస్, జట్టు కార్మికులు కలిశెట్టి శ్రీనివాస్, పున్నాని అప్పారావు, మంతెన కృష్ణ, కామన కొండ, కొల్లి దుర్గారావు, గొర్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: దేశంలో బ్రిటిష్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా, కార్మిక వర్గ సంక్షేమం కోసం ఏఐటీయూసీ యూనియన్ ఎర్రజెండా స్ఫూర్తితో పోరాటాలు చేసిందని

ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంచె వసంతరావు అన్నారు. జంగారెడ్డిగూడెం సీపీఐ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొలుత ఏఐటీయూసీ పతాకావిష్కరణ కుంచె వసంతరావు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 105 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను, 44కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు కోడులుగా విభజించిందన్నారు. దేశంలో ఏఐటీయూసీ అనేక పోరాటాలు చేసి కార్మికుల హక్కులు సాధించుకున్నదని, అమరవీరుల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపన వెంకట రమణ రాజు, ఆర్ టి.సి యూనియన్ నాయకులు రంగనాయకులు, చందా త్రిమూర్తులు, తాళ్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం :కార్మిక హక్కులు, చట్టాలు, సాధన కోసం పోరాటాలు చేస్తూ అనేక విజయాలు సాధించిన ఘనత ఏఐటీయూసీ సంఘానికి దక్కుతుందని రాష్ట్ర నాయకుడు నెక్కంటి సుబ్బారావు అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ

కార్మిక సంఘాలు కొబ్బరి కాయల దిగుమతి సంఘం, అంబేద్కర్ సెంటర్, అన్ని ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల జండాలను కార్యదర్శి నెక్కంటి క్రాంతి కుమార్, పట్టణ సీపీఐ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయరావు ఆవిష్కరణలు చేశారు. అనంతరం పట్టణంలో తీన్మార్ డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలో పలు వీధులు గుండా అంబేద్కర్ కూడలికి చేరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నెక్కంటి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సానబోయిన ఫణి రాజు, నాగళ్ల భాస్కరరావు, దొంగ పూర్ణచంద్రరావు, ప్రసాద్, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం ఏరియాలో :కార్మికోద్యమ వ్యవస్థాపకుల పోరాటస్ఫూర్తితో కార్మికహక్కుల పరిరక్షణకోసం పోరాటాలు సాగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమ సుందర్ పిలుపు ఇచ్చారు. తాడేపల్లిగూడెం ఏరియాలో పలు కార్మిక కేంద్రాల్లో, యూనియన్ కార్యాలయాల్లో , గ్రామాల్లో సుమారు ముప్పై కేంద్రాల్లో పతాకావిష్కరణలు జరిపారు. ఆయా ఆవరణలను ఏఐటియుసి తోరణాలతో

అలంకరించారు. శుభాకాంక్షల సందేశాలను రంగురంగుల ముగ్గులతో వేశారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ సమావేశాల్లో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్, ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, కార్యదర్శి మందలపర్తి హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ తదితరులు మాట్లాడారు. ఏఐటీయూసీ పోరాట చరిత్రను వారు వివరించారు. డి.సోమసుందర్ మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి హక్కులు లేని బ్రిటిష్ పాలనాకాలంలో 1920 అక్టోబర్ 31న ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, జాతీయోద్యమ వీరులు దీనికి సారధ్యం వహించారని, నాటి వ్యవస్థాపక నాయకులు కార్మికులకోసం ఎన్నో పోరాటాలు చేశారని, ఏళ్ళతరబడి జైళ్లలో మగ్గిపోయారని తెలిపారు. మందలపర్తి హరీష్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంనాడు కార్మికనేతలు సాధించిన హక్కులను నేటి పాలకులు హరిస్తున్నారని, అలనాటి నేతల పోరాట స్ఫూర్తితో కార్మికహక్కుల పరిరక్షణకోసం రెట్టింపు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని ఓసూరి వీర్రాజు, ఏరియా ఆస్పత్రివద్ద సీనియర్ కార్మికులు సత్యనారాయణ, రమణమ్మ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద భాషా, శివకుమార్, భవననిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద పడాల శ్రీనివాస్, సి.డబ్ల్యూ.సి.గోడౌన్ వద్ద సింహాచలం, మార్కెట్ యార్డ్ వద్ద మేళం నాగరాజు, అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద సీనియర్ కార్మికుడు సత్యనారాయణ ఏఐటియుసి పతాకాలను ఎగురవేశారు. ఏరియా లోని పలుగ్రామాల్లో భవన నిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఏఐటీయూసీ నాయకులు కొడమంచిలి చంద్రరావు, మార్టపూడి కాటమరాజు, ఉప్పాటి నాగరాజు, మండేలి రామకృష్ణ, మండేల్లి సత్యనారాయణ, రౌతు రాజేష్, శివశంకర్, ధనాల రవి, విజయ, కనకమహాలక్ష్మి, జయసుధ, బోడగిరి వెంకటరమణ, అత్తిలి బాబీ, కోడె సాయిబాలాజీ, కే.రాంబాబు, యాలం నర్సన్న, తాడేపల్లి వెంకటేష్, ఏడుకొండలు, గాది శ్రీను, విజయకుమార్, నానీ, నాగేంద్ర, ఐ.ఎన్.కుమార్,

▶మిగతా 3లో..

కార్మికవర్గ గొంతుక ఏఐటీయూసీ

(2వ పేజీ తరువాయి)

వెంకట లక్ష్మీ, కుమారి, సురేష్, సత్తిబాబు,అప్పారావు తదితరులు నాయకత్వం వహించారు. **ప్రభుత్వ ఆసుపత్రిలో:** ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన ఏఐటియుసిని

బొంబాయి నగరంలో లాలా లజపతిరాయ్, వివి గిరి జవహర్లాల్ నెహ్రూ ప్రారంభించారని తెలిపారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు కార్మిక వర్గ శ్రేయస్సు కోసం పాటు పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘ ప్రధాన కార్యదర్శి వి.దత్తాత్రేయ, సంఘ కార్యదర్శి బి.విజయ వినోద్ నాయకత్వం వహించారు. **భీమవరం:** ఎనిమిది గంటల పని అమలుకు 44 కార్మిక చట్టాలు పునరుద్ధరణకు, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు కోరుతూ ఏఐటీయూసీ పోరాట స్ఫూర్తితో సంఘటిత పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్

స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలు పట్టణంలో శుక్రవారం కార్మికులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు అరుణపతాకాలు ఆవిష్కరించి పలు ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. తొలుత స్కావెంజర్స్ కాలనీలో కిలారి మల్లేశ్వరరావు అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం రద్దు చేసి కార్మికులను కట్టుబానిసలను చేస్తుందన్నారు. కార్పొరేట్, బడా పెట్టుబడిదారుల సంక్షేమమే లక్ష్యంగా కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి కార్మికులకు తీరని ద్రోహం తలపెడు తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నీలాపు శ్రీను, రెల్ల రాము, సత్యనారాయణ, పెద్ద సంఖ్యలో మహిళా కార్మికులు పాల్గొన్నారు. **జనతా బస్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో :** ఏఐటీయూసీ పోరాట స్ఫూర్తితో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులు హక్కులు సాధించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుమల కళాశాల వద్ద జనతా బస్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్

ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చెల్లబోయిన మాట్లాడుతూ ప్రైవేటు బస్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్‌కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి పోరాటం చేయాలన్నారు. మోదీ సర్కారు రవాణా చట్టాలను తుంగలో తొక్కి మోటార్ కార్మికులను రోడ్డున పడేసిందని మండిపడ్డారు. ప్రైవేటు బస్ డ్రైవర్లకు, క్లీనర్లకు రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్లస్థలాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాతాని వెంకటేశ్వరరావు, దూది పాండు, బేతన సుబ్బారావు, వెంకటేశ్వరరావు, సురేష్, సంగీతం మంగన్న, కొప్పినీడి మురళి తదితరులు పాల్గొన్నారు. **చింతలపూడి :** నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మునివర్కర్

యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాను కార్మిక సంఘం నాయకులు ఎస్.కె కాలేషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. మురా కార్మికులు వెంకటేశ్వర రావు, అప్పారావు, డి. రాంప్రసాద్, రమేష్,ప్రసాద్,శ్రీను తదితరులు పాల్గొన్నారు. **కుక్కునూరు:** ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలను కుక్కునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. కుక్కునూరు,

సీతారామనగరంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కుక్కునూరు మండల కన్వీనర్ కొన్నె లక్ష్మయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వరకా శ్యామల, కురాకుల బాబూరావు, మడిపల్లి రమణయ్య, దుక్కిపాటి మహేష్, వేల్పుల మహేష్ , మాచర్ల శ్రీను, కొమ్ము హుస్సేన్, రాములమ్మ,గంగ తదితరులు పాల్గొన్నారు. **వేలేరుపాడు :** ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ

కార్యాలయంలో పట్రా లీలావతి ఏఐటీయూసీ జెండా ఆవిష్క రించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా నాయకులు కారం దారయ్య మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మిక చట్టాలు ఏర్పడ్డాయన్నారు. తద్వారా ఎంతోమంది కార్మిక వర్గానికి మేలు జరిగిందన్నారు. వెట్టి చాకిరీ నుండి విముక్తి కలిపి పనికి తగ్గ ఫలితం ఇవ్వాలని ఏఐటీయూసీ అనేక పోరాటాలు చేసిన విషయాన్ని తెలియజేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ప్రభుత్వాలు కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు కొలూరి సైదా, పిట్టా రమాదేవి, కమ్మచిచ్చు రమాదేవి, మడకం చిలకమ్మా, సూపా వెంకమ్మ, ఆశ వర్కర్లు నాయకులు కరటం సీతామహాలక్ష్మి, అనూష, సోడే వేణు, మడకం వెంకమ్మ, చిచ్చుడి శ్యామల, కారు డ్రైవర్ల యూనియన్ నాయకులు సూరిబాబు, హనుమంతరావు, వెంకటేశ్వరావు, పుల్లరావు, రాంబాబు, సిపిఐ నాయకులు బాడిశ రాము, పిట్టా ప్రసాద్, బంధం అర్జున్, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు : శ్రమజీవుల హక్కుల సాధనకై నిరంతరం పోరాడే ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రాంతీయ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెంటపాడు వాటర్ ట్యాంకర్ దగ్గర ఏఐటియుసి జండాను సంఘం సీనియర్ నాయకులు జి. గురువులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన

కార్యక్రమానికి లక్ష్మి అధ్యక్షత వహించారు. నాయకులు మాట్లాడుతూ 105 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటియుసి భారత కార్మిక వర్గానికి అనేక హక్కులను రాయితీలను సాధించిపెట్టిందని తెలిపారు.

ఏఐటీయూసీ సాధించిన కార్మిక హక్కులను రాయితీలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగ, కార్మికునిపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ నాయకులు కుంచాల లక్ష్మి, కోన రాజేష్, ఉప్పాటి సింహాచలం, అడ్డాల వరలక్ష్మి, కుంచాల నాగరాజు, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాబురావు మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు

పలువురు నేతల నివాళులు

విశాలాంధ్ర-ఏలూరు: కార్మిక ఉద్యమనేత చింతకాయల బాబురావు మరణం జిల్లాలో కార్మిక ఉద్యమానికి, సీపీఎం పార్టీకి, వామ పక్ష ఉద్యమాలకు తీరనిలోటని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన భౌతికకాయాన్ని ఏలూరు ఆశ్రమం మెడికల్ కాలేజీకి కుటుంబసభ్యుల సమక్షంలో అందజేశారు. ముందుగా తాడేపల్లిగూడెం బాబురావు నివాసం నుండి పట్టణంలో అంతిమయాత్ర అనంతరం ఏలూరు మెడికల్ కాలేజ్ వరకు అంబులెన్స్‌లో తీసుకొని రాగా ఆశ్రమం మెడికల్ కాలేజ్ గేటు ఎదురుగా సిపిఎం, సిపిఐ, వామపక్ష అభిమానులు, సానుభూతిపరులు వివిధ సంఘాల నేతలు ఆయన భౌతికకాయానికి నివాళులర్పిస్తూ, ఆశ్రమం మెడికల్ కాలేజ్ ఎంట్రన్స్ నుండి కాలేజీ లోపల వరకు ర్యాలీగా నినాదాలు చేస్తూ మెడికల్ కాలేజీకి భౌతికకాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, సీనియర్ నాయకులు మంతెన సీతారాం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎ.రవి, జెవన్ని గోపాలన్, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏపీ ఎన్జీవో జిల్లా పూర్వాధ్యక్షులు ఎల్.వి. సాగర్ తదితరులు, కుటుంబ సభ్యులు, బాబూరావు భార్య శ్రీదేవి, కుమారుడు సిద్ధార్థ బాబూరావు భౌతికకాయాన్ని కళాశాల అనాటమీ డిపార్ట్మెంట్

వారికి అప్పగించారు. ఈ సందర్భంగా రవి అధ్యక్షతన జరిగిన సభలో వి.వెంకటేశ్వర్లు, ఎం. కృష్ణ చైతన్య, విద్యాసాగర్ మాట్లాడుతూ బాబురావు సిపిఎం నాయకుడిగా కార్మిక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించడంతో పాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రైస్ మిల్ యూనియన్లో కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన మాట్లాడిన నేతగా, కార్మిక నేతగా మంచి గుర్తింపు పొందారని తెలిపారు. అలాంటి బాబురావు మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల నాయకులు కర్రి నాగేశ్వరరావు, కే.గోపాలన్, పివి ప్రతాప్, డీవెన్విడి ప్రసాద్, ఆర్.లింగరాజు, తెల్లం రామకృష్ణ, ఎం. నాగమణి, కె. శ్రీనివాస్, పి. రామకృష్ణ,జి.రాజు రాష్ట్ర నాయకులు వై.రామ ఏలూరు నగర కార్యదర్శి పంపన రవి నాయకులు ఎం. ఇసాక్ ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.శ్యామలరాణి, చేతి వృత్తుల కన్వీనర్ పి. ఆదిశేషు, సిపిఐ నగర నాయకులు హేమ శంకర్, మానవతా నగర అధ్యక్షులు మేతర అజయ్ బాబు, సిపిఎం మాజీ కౌన్సిలర్ కంది విశ్వనాథం తదితరులు పాల్గొని బాబురావు మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

రైతులను ఆదుకోవాలి : సీపీఐ వినతి

విశాలాంధ్ర - వేలేరుపాడు : మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన మండలంలోని ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం మండలానికి వచ్చిన ఆర్డీఓకు సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. అకాల వర్షం వలన మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయనకు తెలియజేశారు. పత్తి, వరి, మినుము, పెసర, మిర్చి తదితర పంటలకు ఎక్కువగా నష్టం వాటిల్లిందన్నారు. గిరిజనులు అధి కంగా పోడు బంజర భూముల్లో

వ్యవసాయం చేస్తున్నారని ఆయా భూముల్లోని పంటలను కూడా పరిగణలోకి తీసుకొని నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దెబ్బతిన్న పంటలను మండలంలో వ్యవసాయ యార్డు ఏర్పాటు చేసి మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు వరదల వలన ఆ తర్వాత వచ్చిన అకాల వర్షాల వలన తీవ్రంగా నష్టపోయారని మానవతాదృక్పథంతో ఆలోచించి ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏపీజీఎస్ మండల నాయకులు బంధం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: తుపానుతో నష్టపోయిన ప్రతి రైతుకూ తక్షణ నష్టపరిహారం,ఇన్పుట్ సబ్సిడీ పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అందించాలని వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. శు క్రవారం గణపవరం మండలంలో పిప్పర, కోమట్లపాలెం, కాశీపాడు గ్రామాలలో మొంథా తుపాను ప్రభావం వల్ల తీవ్రంగా నష్టపోయిన

పంట పొలాలను రైతులతో మమేకమై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాసుబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారుగా 5400 ఎకరాలలో పంట నష్టం జరగగా గణపవరం మండలంలోనే 1900 ఎకరాలు వరి పంట నేలకొరిగి నష్టం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ గణపవరం మండల వైసీపీ అధ్యక్షుడు దండు రాము ,వెజ్జు వెంకటేశ్వరరావు, ఇందుకూరి వెంకట నరసింహరాజు, జల్లికొమ్మర సర్పంచ్ కురెళ్ళ వెంకట రత్నం, కొట్టు నరేష్ ,ఉదయ భాస్కర్ రాజు, సర్పంచ్ గుర్రం సుబ్బారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

వసతులు

(1వ పేజీ తరువాయి)

48,025 మంది ప్రజలు ప్రభావితం అయ్యారని తెలిపారు. తుపాను వల్ల 61 ఇళ్లు డ్యామేజ్ అయ్యాయని, వ్యవసాయ శాఖకు సంబంధించి 33,596 మంది రైతులకు సంబంధించి 21 వేల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని, హార్టికల్చర్‌కు సంబంధించి 1201 మంది రైతులకు సంబంధించి 668 హెక్టార్లు పంటకు నష్టం వాటిల్లిందని వివరించారు. జిల్లాలో ఐదు పశు వులు మరణించాయని, ఆరు బోట్లు డ్యామేజ్ అయ్యా యని, ఆ జిల్లాలో 13 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు డ్యామేజ్ అయ్యాయని వీటి అంచనా విలువ సుమారు 6 కోట్లు రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేసా తీర్మానం లేకుండా భూసేకరణ తగదు

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: గిరిజనుల ఆధిపత్యం ఉన్న షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పేసా కమిటీ తీర్మానం లేకుండా ఆర్ అండ్ ఆర్ భూ సేకరణ చేయడం తగదని పేసా కమిటీ అధ్యక్షురాలు తెల్లం వెంకా యమ్మ అన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ మండలంలోని రేగులకుంట, తాడిటోట, వీరన్నపాలెం, బుట్టాయిగూడెం తదితర గ్రామాల్లో పంచా యతీ, పేసా కమిటీ తీర్మానం లేకుండా సంబంధిత అధికారులు దళారులతో కుమ్మక్కై ఇష్టాను రాజ్యాంగా సర్వే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఈ చట్టానికి అనుగుణంగా గ్రామసభలు, పేసా కమిటీ తీర్మానం లేకుండా భూ సేకరణ విషయంలో ఎవరికి తోచినట్లు వారు ప్రవర్తిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేష్, కె రాజు, కె.చెల్లారావు, ఎం. సీతారాముడు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి : డీఎస్పీ రవిచంద్ర

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక విద్య వికాస్ విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని డీఎస్పీ రవిచంద్ర ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ సౌజన్యంతో జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్, విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు దాసరి శేషుకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవిచంద్ర మాట్లాడుతూ క్యాన్సర్ను సకాలంలో గుర్తిస్తే ఆ వ్యాధి బారి నుంచి బయట పడవచ్చు అన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ రత్నకుమారి, జోన్ చైర్పర్సన్ హనుమంతరావు, జిల్లా క్యాబినెట్ మెంబర్ అట్లూరి సురేష్, విద్యా వికాస్ విద్యాసంస్థల అధినేత శ్రీనివాసరావు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, వైద్యులు, తమ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారి సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండల విద్యాశాఖాధి కారిగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన కె.రామారావు సేవలను ఉపాధ్యాయులంతా కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తికి ఈయన ఆదర్శ ప్రాయులని ప్రశంసించారు. లింగపాలెం మండల విద్యా శాఖ కార్యాలయంలో శుక్రవారం ఈయనకు పదవీ విరమణ అభినందన సభను ఉపాధ్యాయులంతా కలిసి నిర్వహించారు. నిబద్ధత గల అధికారిగా రామారావు పనిచేసే అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి ఈయనను సత్కరించారు. కార్యక్రమంలో రెండవ మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర, ఉపాధ్యాయ సంఘ నాయకులు సొంగ నాగేశ్వరరావు, నగరం శ్రీనివాస్, కుటుంబరావు, తిరుపతి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

'రాజ్‌ట్రస్ట్' పేదలకు పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర -భీమవరం: పేద ప్రజలకు సహాయం చేయడమే నిజమైన మానవత్వం అని పలువురు వక్తలు అన్నారు. భీమవరంలోని రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని వారి మిత్రబృందం ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భీమవరం గునుపూడిలోని రాజ్ ట్రస్ట్ ఆవరణలో కేక్ కట్ చేసి పేదవారికి సుమారు లక్షా 50 వేల సహకారాన్ని అందించారు. ఇరువురు అంధుల కుటుంబాలకు రూ.30 వేలను దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్, రాజ్ ట్రస్ట్ డైరెక్టర్ గంటా పాల్ రోనాల్డ్ చేతుల మీదుగా అందించారు. రోనాల్డ్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవులకన్న సహాయం చేసే చేతులు మిన్న అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొప్పినీడి శ్రీనివాస్, రెడ్డి సత్తిబాబు, కాకిలేటి ఆనంద్ కుమార్, గొల్ల కిరణ్, కూర్మ ఆనంద్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

చిర్రి చారిటబుల్ ట్రస్ట్ సహాయం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : పాకలగూడెం గ్రామానికి చెందిన తెల్లం స్వాతి అనే మహిళ భర్తను కోల్పోయి ,ముగ్గురు చిన్నారుల బాధ్యత లను మోస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి తెలుసుకుని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పందించారు. శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిర్రి చారిటబుల్ ట్రస్ట్ నుండి తెల్లం స్వాతికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఇబ్బందుల్లో ఉన్నవారిని తన సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు అందరికీ ఆదర్శం అని పలువురు ప్రశంసించారు.

బాబురావు మరణం కార్మికవర్గానికి తీరనిలోటు

అంతిమయాత్రలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: కార్మిక ఉద్యమనేత చింతకాయల బాబురావు అంతిమయాత్ర శుక్రవారం సీపీఎం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సిఐటియు, అంగన్వాడి, యూటీఎఫ్, ఉద్యోగ, కార్మిక సంఘాలు, అభిమానులు, కార్యకర్తల ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో ఆయన గృహం వద్ద నుండి భారీ ర్యాలీతో నిర్వ హించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బాబురావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతకాయల బాబురావు మరణం సీపీఎంకు, తాడేపల్లిగూడెం ప్రాంతానికి, కార్మికులకు తీరని లోటు అన్నారు. తాడేపల్లిగూడెం ప్రాంతంలో కార్మిక ఉద్యమాన్ని బలపరచడం లోనూ పార్టీని విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన లేని లోటును ఇక్కడున్న కార్మిక నాయకులు, రైతు నాయకులు, పార్టీ కార్యకర్తలు పూడ్చవలసిన అవసరం ఉందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్వి గోపాలం మాట్లాడుతూ కమ్యూనిస్టులంటే జీవించినప్పుడు మాత్రమే కాకుండా మరణించిన తర్వాత కూడా ప్రజలకు సేవలు అందిస్తారని, అందుకు నిదర్శనంగా ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు వైద్య విద్యార్థుల ప్రయోజనార్థం ఏలూరు ఆశ్రమ ఆసుపత్రికి అందజేస్తున్నట్టు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ చింతకాయల బాబురావు అంతిమయాత్ర ఆయన స్వగృహం నుండి

ర్యాలీగా డిఎస్ చెరువు, శేషమహల్ రోడ్డు, ఓవర్ బ్రిడ్జి మీదగా ఏలూరు బస్టాండ్ కు చేరి అక్కడనుండి అంబులెన్స్ ద్వారా ఆయన భౌతిక కాయాన్ని ఏలూరు ఆశ్రమ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, జయరామ్, దడాల సుబ్బారావు, మంతెన సీతారాం, కె.ప్రభాకరరెడ్డి, సిఐటియు రాష్ట్ర నాయకు రాలు బేబీ రాణి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, జిల్లా కార్యదర్శి జే ఎన్ వి గోపాలన్, కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు, పి.వి.ప్రతాప్, కేతా గోపాల్,బి.వాసు దేవరరావు, కౌరు పెద్దిరాజు,పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.రాజా రామోహన్ రాయ్, జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిఐటియు పట్టణ కన్వీనర్ జవ్వాది శ్రీను మరియు సిపిఎం కార్యకర్తలు, సిఐటియు పట్టణ అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే రోషన్ పర్యటన

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జంగారెడ్డి గూడెం మండలంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్‌కుమార్ పర్యటించి నష్టం వాటిల్లిన వరి పంట పొలాలను పరిశీలించారు. శుక్రవారం ఆయనతో పాటు వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక రైతులు కలిసి పేరంపేట గ్రామంలో కాలినడకన నష్టపోయిన పంట పొలాల్లో విస్తృతంగా పర్యటించారు. మొంథా తుపాను ప్రభావంతో వరి పంటలు నేలకొరిగిన పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్, రైతులతో మాట్లాడుతూ పంట నష్టాన్ని స్వయంగా పరిశీలించిన తనకు రైతు బాధ ఏంటో అర్థం చేసుకున్నానని, పంట నష్టపరిహారం ఇప్పించి రైతులను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు, పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, రావూరి కృష్ణ, అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పర్యటన

(1వ పేజీ తరువాయి)

ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఇరిగేషన్ అధికారులను, తహసిల్దార్ ను ఆదేశించారు. గొల్లవారినితిప్పలో పీహెచ్సీ లేని కారణంగా అనారోగ్యం వచ్చిన, మహిళలకు ప్రసవం వచ్చిన తుందుర్రు తీసుకెళ్లవలసి వస్తుందని, త్రీఫేజ్ కరెంటు అవసరం ఉందని, కరెంట్ పోల్స్ ను మార్చడంతో పాటు, కరెంటు వైర్లను కూడా మార్చాలని ఆ గ్రామ ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఆయా సమస్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తోకతిప్ప గ్రామంలో ముంపు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి స్థానిక ప్రజలతో ముంపునకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్ వెంట క్షేత్రస్థాయి పరిశీలనలో భీమవరం ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, ఇరిగేషన్ శాఖ కెనాల్స్ ఈఈ యు.రమేష్, డ్రెయిన్స్ ఈఈ రుద్ర నరసింహ అప్పారావు, కెనాల్స్ డిఈ పి.ఎన్.వి.వి.ఎస్.మూర్తి, ఏఈ జయప్రకాష్, ఏఈ డ్రెయిన్స్ ఎండి ఖాదర్, హౌసింగ్ ఏఈ వి.శశి కుమార్, భీమవరం ఎంపిడిఓ గంగాధర్ రావు, దొంగపిండి సర్పంచ్ బొడ్డు రేవతి, మాజీ సర్పంచ్ నాగిడి ముత్యాలరావు, జడ్పీ స్కూల్ హెచ్ఎం జె.వీరభద్రం, పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్య, స్థానిక పెద్దలు తిరుమాని శ్రీరాములు, స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర -నూజివీడు : మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి, మాజీ ఉప ప్రధానమంత్రి కీ.శే. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమాలను నూజివీడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జి మరీదు కృష్ణ, పీసీసీ మాజీ కార్యదర్శి బిడి రవికుమార్ మాట్లాడుతూ భారత దేశాన్ని 21వ శతాబ్దంలోనికి ఘనంగా నడిపిన వ్యక్తి ఇందిరా గాంధీఅని, భూ సంస్కరణలు, రాజాభరణాల రద్దు,బ్యాంకుల జాతీయకరణ ద్వారా పేదల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్య క్షులు పరిమి సాగర కుమార్, కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, నూజివీడు టౌన్, నూజివీడు రూరల్,ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి మండలాల అధ్యక్షులు యార్లగడ్డ ఆంజనేయులు, పొట్లూరి రాంబాబు, సూర్యదేవర ప్రసాదు, అమిరిశెట్టి వెంకటేశ్వర రావు, చీకటి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లె పాము ప్రసాద్, టిఆర్‌బి విఠల్ కుమార్, పెండెం లోకేష్,దుక్కిపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండలంలో పరింపుడి గ్రామంలో మొంథా తుపాను కారణంగా పంట నష్టపోయిన వరి పంట పొలాలను బాలరాజు శుక్రవారం వ్యవసాయ శాఖ ఏడి బుజ్జిబాబు, మండల వ్యవసాయశాఖ అధికారి పోసారావులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకుంటుందని అన్నారు. పోలవరం నియోజక వర్గంలో 50 కుటుంబాలకు మూడు వేల రూపాయల చొప్పున నగదు, 25 కేజీలు బియ్యం , నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టీడీపీ మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, పట్టణ జనసేన అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పడిన గండి పూడ్పించిన అధికారులు

విశాలాంధ్ర-లింగపాలెం: నరసన్న పాలెం పంచాయతీలోని బుల్లా వారిగూడెం వెళ్లే రోడ్డు మార్గానికి గండిపడింది. పొలాల్లో పడిన వర్షపు నీరు చెరువులోకి వెళ్లేందుకు పైపులు వేశారు. ఈపైపులకు తుక్కు,చెట్లు అడ్డుపడటంతో పైపులు మూసుకుపోయాయి. అధిక వర్షాల వల్ల రోడ్డుపైన నీరు ప్రవహించడంతో కొట్టుకుపోయి గండి పడింది.దీంతో రాకపోకలు స్తంభించాయి. పంచాయతీరాజ్ ఏఈ జగన్నాధరావు గండిని పూడ్పించటంతో రాకపోకలు పునరుద్ధరణ అయ్యాయి.

జూదం ఆడుతున్న నలుగురి అరెస్ట్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్ది ఆంజనేయస్వామి గుడి సమీపంలో పేకాటాడుతున్న నలుగురు వ్యక్తులను జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్.. ట్రైని సబ్ ఇన్స్పెక్టర్ ఎం.హరిగోపాల్ ఆధ్వర్యంలో క్రైమ్ పార్టీ ఏఎస్ఐ సంపత్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6,370 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురి పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కానిస్టేబుల్స్ రమేష్, షాను పాల్గొన్నారు.

పంట పోలాల పరిశీలన

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం బంద పురంలో శుక్రవారం నాడు తుఫాను వలన దెబ్బతిన్న వరి, ఇతర ఉద్యానవన పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా మార్టేరు వరి శోధన సంస్థ శాస్త్రవేత్తలు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు చల్ల వెంకట నరసింహారావు మానుకొండ శ్రీనివాస్ సిహెచ్ శ్రీనివాస్ ప్రకృతి వ్యవసాయ జిల్లా డిపిఎం తాతారావు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకృతి వ్యవసాయంలో ఏ విధమైన ఎరువులు పురుగుమందులు లేకుండా పిఎండిఎస్ పచ్చిరొట్ట ఎరువులు వేసి పండించిన వరి పంటలో తుఫాను ప్రభావానికి ఏమాత్రం నష్టం లేకుండా తక్కువ నష్టంతో పంట ఉన్నట్లు తెలిపారు. ఎరువులు పురుగు మందులు వాడిన వాడిన పంట డామేజ్‌గా ఉన్నట్లు తాము గమనించినట్లు తెలిపారు బంధపురం గ్రామానికి చెందిన పెనుబోతుల గంగాధరరావు పొలంలో పకృతి వ్యవసాయం పండించిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడకం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం కొవ్వూరు డివిజన్ ట్రైని మాస్టర్ సోమిశెట్టి శ్రీనివాస్ పకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న విష్ణు చక్రవర్తి

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం కడియపులంక పంచాయతీ పరిధిలోని బుర్రిలంక గ్రామానికి చెందిన టీవీసీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి మరో సారి మానవత్వాన్ని చాటుకున్నారు. అభాగ్యులకు తోడుగా నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. సంపాదనలో కొంత శాతం వెచ్చించి సేవా కార్యక్రమాలు చేపట్టి, తద్వారా మానసిక సంతోషాన్ని పొందుతున్నట్టు చెబుతున్నారు. మండల కేంద్రమైన కడియం గ్రామానికి చెందిన గానుగుల సీతారత్నం (90) అనే వృద్ధురాలు నడవలేని పరిస్థితిలో ఉండడంతో, స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న తాడాల విష్ణు చక్రవర్తి ఖర్చుకు వెనకాడకుండా సౌకర్యవంతమైన వీల్ చైర్ ను కొనుగోలు చేసి, ఆ వృద్ధురాలు ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల మధ్య ఆమెకు అందజేశారు. వీల్ చైర్ తో పాటు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కొంత నగదు మరియు కొత్త బట్టలను అందజేశారు. తన బాధను అర్థం చేసుకుని, వీల్ చైర్ సమకూర్చడంతో ఆ వృద్ధురాలి కళ్ళల్లో కృతజ్ఞత, ఆనందం వెల్లి విరిసింది. ఈ కార్యక్రమంలో చిలుకూరి రామకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా ఇంటింటి సర్వే

విశాలాంధ్ర- నల్లజర్ల: మొంతా తుఫాను కారణంగా గ్రామాల్లో ప్రజలకు జ్వరాలు డయేరియా వాంతులు విరేచనాలు వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సిహెచ్ శైలజ తెలిపారు.నల్లజర్ల మండలం పోతవరం పీహెచ్సీ పరిధిలో ప్రతి గ్రామంలోనూ డాక్టర్, శైలజ ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే తో పాటు ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ ఎం జయ ప్రకాష్, ఎం. ఎల్. హెచ్. పి. సంకీర్తన, ఏ. ఎన్. ఎం.ప్రశాంతి, ఆశాలు పాల్గొన్నారు.

రాజనీతిజ్ఞురాలు ఇందిరా గాంధీ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటి: భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ అని, ఆమె బ్యాంకులను జాతీయం చేసి గొప్ప సంస్కరణలు చేశారని, ఇది ఆమె గొప్పతనమని , ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన పంచ సూత్రాలు భారతదేశ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు ఉదయం స్థానిక సీతంపేట రాజీవ్ గాంధీ పార్క్ (వాటర్ ట్యాంక్ ల పార్క్) లో ఉన్న శ్రీమతి ఇందిరా గాంధీ గారి విగ్రహానికి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ బత్తిన చందర్రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీర్రాజు, దంటు వీర వెంకట్రావు, తిరుపతి శ్రీను, వెదురుపాక శ్రీను, శ్రీకాకుళపు వెంకటరమణ, నారాయణపురపు సతీష్, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు: డీఎస్పీ

విశాలాంధ్ర - రాజానగరం : సైబర్ నేరగాళ్లు పన్నే ఉచ్చులో ఎవ్వరు పడవద్దనీ, కొద్దిపాటి అవగాహనతో అప్రమత్తం కావాలని రాజమహేంద్రవరం ఉత్తర మండలి డీఎస్పీ వై.శ్రీకాంత్ అన్నారు. మండలంలోని కానవరం గ్రామంలోని గాయత్రి విద్యాసంస్థల నందు రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ అధ్యక్షతన గాయత్రి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి వివివి ఎస్ ఎన్ మూర్తి ఆధ్వ ర్యంలో విద్యార్థులకు శుక్రవారం జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ కలియుగం, రాతియుగం, స్వర్ణయుగం అని ఒక్కప్పుడు చెప్పుకొనే వాళ్లమని ప్రస్తుతం డిజిటల్ యుగం అని కొంతమంది చెప్పుకుంటూ చదువును పక్కదారి పెడుతున్నారని చెప్పారు. దీంతో విద్యార్థులు ఎంతో కోల్పోతున్నారని వాపోయారు. సైబర్ నేరగాళ్ల మాటలకు సమాజంలో అనేక మంది ప్రజలు,విద్యార్థులు మోసపోకుండా ఉండేందుకు విద్యార్థులకు పిపిటి ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉచితాలకు ఎవ్వరు ఆశ పడవద్దని, సైబర్ నేరగాళ్లు చెప్పే మాయ మాటలకు లోనవ్వద్దన్నారు. సభాధ్యక్షులు సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరాలు భారిన వారు వెంటనే స్తానిక పోలీసులను ధైర్యంగా ఆశ్రయించాలని, వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కి ఫిర్యాదు చెయ్యాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన గాయత్రి విద్యాసంస్థల కార్యదర్శి వివి ఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ దేవి బంగారం మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల సమాజానికి అవగాహన కల్పించడానికి విద్యార్థులు నడుం బిగించాలని కోరారు. విద్యార్థులు ద్వారానే ఆన్లైన్ మోసాలు ,సైబర్ నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. అందుకు కోసమే విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సైబర్ విభాగం సిబ్బంది సురేష్ ,మహేష్ రవికుమార్,గాయత్రి విద్యాసంస్థలు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు ఆర్థిక భరోసా



విశాలాంధ్ర - సీతానగరం: సీఎం సహాయ నిధి చెక్కులు ద్వారా పేదలకు ఆర్థిక బరోసా కలుగు తుంది అని జనసేన రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. మండలంలో చినకొండే పూడి, ముగ్గుళ్ళ, రాజంపేట, మునుకూడలి, సింగవరం గ్రామాల్లోసుమారు మూడు లక్షల రూపాయల విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి బత్తుల వెంకటలక్ష్మి స్వయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కాండ్రు శేఖర్, మట్టా వెంకటేశ్వరరావు, తొర్రిగడ్డ వైస్ చైర్మన్ జగపతి రాజు, కొనే శ్రీను, కోసూరి త్రిమూర్తులు రాజు, మట్టా కాపు, సురేష్, కతా సత్యనారాయణ మొదలగు కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-కోరుకొండ: తుఫాను అనంతర పరిస్థితులను సమీక్షించేందుకు కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోతపల్లి, శ్రీరంగ పట్నం గ్రామం (కోటికేశవరం పరిధి)లను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. వేంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేంకటేశ్వరరావు తుఫాను తర్వాత చేపడుతున్న వైద్య చర్యలు, తాగునీటి నిల్వల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు, గృహ సర్వే కార్యక్రమాల అమలును సమీక్షించారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్య భద్రత కోసం నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత వైద్య అధికారులు, ఏఎన్ఎం.లు , ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అలాగే వెక్టర్‌బోర్న్ మరియు వాటర్‌బోర్న్ వ్యాధుల నివారణ చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - కడియం : మొంథా తుఫాను కారణంగా ప్రజలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కడియం, కడియపులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ ఎం మణిజ్యోత్స్న, డాక్టర్ ఎన్ జెస్సీ సుప్రియ అన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా ఉంటుందని, దీనివల్ల డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, కావున ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని, తద్వారా డయేరియా వంటి వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. తుఫాను అనంతర చర్యలలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటి జ్వరాల సర్వే చేస్తున్నారని చెప్పారు. పంచాయతీ వారి సహకారంతో నిల్వ ఉన్న నీటిలో దోమల మందు పిచికారీ చేస్తున్నారని, వాటర్ క్వాలిటీ టెస్ట్ నిర్వహిస్తున్నారని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఎవరికైనా స్వల్ప అనారోగ్య లక్షణాలు కనిపించినా, వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తగు వైద్యం తీసుకోవాలని తెలిపారు.

తుపాను బాధితులకు ప్రభుత్వం తోడ్పాటు

విశాలాంధ్ర - కొవ్వూరు : మొంథా తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగానికి, ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్డీవో రాణి సుస్మిత పేర్కొన్నారు. శుక్రవారం కొవ్వూరు మండలంలోని మద్దూరు గ్రామం జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం తుఫాను ముందస్తు హెచ్చరికల దశలోనే యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వలన తుఫాను ప్రభావం ఉన్నప్పటికీ ఎటువంటి మానవ, పశు నష్టం జరగకుండా సమర్ధవంతంగా నివారించగలిగామని తెలిపారు.ఎంపీపీ నారాయుడు, తహసీల్దార్ ఎమ్ దుర్గా ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

బిలాల్ మస్క్ షాదీ ఖానాకు కమిటీ నియామకం

విశాలాంధ్ర - రాజమండ్రి సిటి: వక్ఫ్ బోర్డు ద్వారా నగరంలో బిలాల్ మస్క్ షాదీ ఖానాకు 11 మందితో అధికారికంగా కమిటీని నియమించడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. ఈ మేరకు కమిటీ సభ్యులతో నగర టీడీపీ కార్యాలయానికి అందిన ఉత్తర్వులను సదరు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ , మహ్మద్ అబ్దుల్లా తదితరులతో కలిసి అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమిటీ ప్రెసిడెంట్‌గా మహ్మద్ ఇమానుద్దీన్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ అజీమ్, కార్యదర్శిగా మహ్మద్ కరీముల్లా ఖాన్, ట్రెజరర్‌గా అల్లాఉద్దీన్ షరీఫ్, సభ్యులుగా యూసఫ్ అమీర్, షేక్ రబ్బానీ, మహ్మద్ ఫిరోజ్ ఉస్సేన్, మహ్మద్ బషీర్ అహ్మద్, షేక్ అబ్దుల్ కరీమ్, సయ్యద్ రఫీ, మహ్మద్ అబ్బాస్ నియమితులయ్యారని తెలిపారు.

PUBLIC NOTICE

Known to all that applicant BOMMISETTI VINAYAKA NAIDU, S/o. BOMMISETTI SUBASH BABU and Co-Applicants BOMMISETTI SUBASH BABU, s/o BOMMISETTI SURYANARAYA BOMMISETTI VEERA SRILAKSHMI w/o BOMMISETTI SUBASH BABU have been sanctioned a Prosperity Loan by Repco Home Finance Ltd., for LAP Prosperity Loan East Godavari District, Rajahmundry District Registrar's Office Limits, Rajahmundry Municipal Corporation Area, Jampeta, Chopparapu Vari Veedhi, Old T.S.No.1341,and New T.S.No.1341-1,Block No. 33, Ward No.4, Old Door No.11/266, Present Door No.27-7-16 Bangala Tiles House and Daba house consisting site an extent of 103-44 Square Yards site boundaries, measurements particulars:

EAST : 49-0 Ft. House Wall of Yarra Nagaratnam

SOUTH : 19-0 Ft. Property belongs to others

WEST : 49-0 Ft. Property belongs to Vakada Appa Rao & others

NORTH : 19-0 Ft. Raja Veedhi

Within the above boundaries an extent of 103-44 Square yards or 86-48 Square Meters site in it Door No. 27-7-16 Bangala Tiles House and Daba house, together with doors, doorways, windows, cup boards, general ways, electrical service connection and with all usual easement rights. An extent of 10.71 Square Yards gifted to the Municipal Corporation of Rajamahendravaram under the Registered Gift Deed Vide Document No 4381/2020 and the loan applicant remained only an extent of 92.73 Square Yards of Site and the same to mortgaged by in favour of Repco Home Finance ltd , Rajhamundry Branch to avail Prosperity Loan for LAP – Prosperity Loan of Rs.30,00,000/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

KARTHA JAGADEESH KUMAR, Advocate
Office : D.No.12-3-32/1A, Besides Road of Narayana School, Aryapuram, Rajamahendravaram-533104

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

రేఖ భాస్కరరావు మాట్లాడుతూ 1920 అక్టోబరు 31వ తేదీన ఏర్పడిన ఎ.ఐ.టి.యు.సి. దేశం లోనే ప్రప్రథమ కార్మిక సంస్థ అని స్వాతంత్ర్య పోరాటంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందన్నారు. ఎ. ఐ. టి.యు.సి, నాయకులు మాముడూరి నాగేంద్ర వర ప్రసాద్ , మెయిలి శ్రీను, రామిశెట్టి సత్తిబాబు, బీజా అప్పారావు,కోసూరి శ్రీను,, మామిడిసన్యా సిరావు, రొంగల శ్రీను, పెంటపాటి వెంకట్రావు, బద్ది సూరిబాబు, చోడి శెట్టి లోవరాజు , జల్లా వెంకటేశులు, నంద్యాల వీర్రాజు పొలిమాటి తాతబ్బాయి,, గాడిరవి, ఖండవల్లి మాణిక్యం,క్రొవ్విడి నాగరాజు, క్రివ్విడి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నిడదవోలు : ఏ.ఐ.టి.యు.సి 106 వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిడదవోలులో ఎ.ఐ.టి.యు.సి. ఏరియా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భముగా పలు కార్మిక సంస్థల వద్ద ఎ.ఐ.టి.యుసి పతాకాల్ని ఆవిష్కరించిన ఎ.ఐ.టి.యు.సి నా యకులు కార్యకర్తలు నిడదవోలు మెయిన్ రోడ్ లో పొట్టిశ్రీరాములు విగ్రహము వద్ద శ్రీ వెంకటేశ్వరా జట్ల సంఘం ఆధ్వర్యంలో ఎ. ఐ.టియుసి పతకాన్నిఎ.ఐ.టి.యు.సి. నాయకులు రేఖ భాస్కరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా

పంట నష్టం అంచనా

విశాలాంధ్ర– తాళ్లపూడి: తుఫాను ప్రభావం ఎక్కువ శాతం వ్యవసాయ పంటల పై చూపింది. దాదాపుగా 3000 ఎకరాల కు పైగా భారీ వర్షాల గాలుల తాకిడి కి గురయ్యాయని అధికారుల ప్రాథమిక అంచనా. వరి, అరటి, మినుము పంటల రైతులు పరిస్థితి చాలా దయనీయంగా ఉంది, ఉన్నతధికారుల ఆదేశాల మేరకు నష్టాల అంచనా చేయిస్తున్నారు. సచివాలయాల వ్యవసాయ సహాయకులు ద్వారా పంటలను పరిశీలించి జాబితాలు తయారు చేయాలని ఆదేశించినట్లు వ్యవసాయాధికారిని రుచిత తెలిపారు. 2000 ఎకరాల వరి, 600 ఎకరాల మినుము పాడైనట్లు తెలిపారు. అరటి ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు బృందం, డాక్టర్ పి లలిత కామేశ్వరి, డాక్టర్ కే.రవీంద్ర కుమార్ బృందం కొవ్వూరు మండలం పెనకనమెట్ట, తాళ్లపూడి మండలం మలకపల్లి లో పర్యవేక్షించి రైతులకు మెళకువలు తెలిపారు .

భరత్‌రామ్‌పై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ: రాజ్యాంగ బద్ధంగా ప్రజలచే అత్యధిక మెజార్టీతో ఎన్నుకోబడిన రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం స్థానిక త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు, లీగల్ సెల్ విభాగం, వివిధ డివిజన్ల కమిటీల సభ్యులు ఫిర్యాదు చేశారు. అనంతరం నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీద మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అనుచితమైనటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. నగర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీను, ఉపాధ్యక్షులు బూరా రమణ, ఉదమల నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు చెన్నా వెంకటరమణ, కారంగి వీర్రాజు, బత్తిన రవి కుమార్, కార్యదర్శులు కొమరం సురేష్, పెద్ద, వివిధ డివిజన్ ఇన్‌ఛార్జ్ లు దుత్తలపు గంగాధర్, కానేటి ప్రభుదాస్, లీగల్ సెల్ నగర అధ్యక్షులు కొమ్మర్తి బాబ్జి, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పూడి నవీన్, సభ్యులు సీహెచ్‌జి కిషోర్, ఈ సత్యం, నాయకులు కవులూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణంలో స్వాతంత్ర సమర యోధుడు కమ్యూనిస్టు నేత కామ్రేడ్ చింతపల్లి కృష్ణమూర్తి స్మారక స్థూపం వద్ద అరుణ పతాకం ఆవిష్కరణతో ఏఐటియుసి 106వ ఆవిర్భావం దినోత్సవం కార్యక్రమం జట్టు లేబర్‌యూని యన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కురచ నాగేశ్వరరావు చేతులు మీద ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సత్తిబాబు హాజరయ్యారు. తొలుత ఉదయం 5 గంటలకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆవిర్భావం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ఏపీ మెడికల్ ఎంప్లాయిస్‌యూని యన్ ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) బస్సు స్టాండ్ వద్ద, ఆంధ్ర ఆటో వాలా యూనియన్ (ఏఐటీయూసీ) కలశం సెంటర్ నందు ఏఐటీయూసి పతాకాలు ఎగుర వేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ఆటోవాలా యూనియన్ జిల్లా అధ్యక్షులు వియస్ రాజు అధ్యక్షత వహించారు. కామ్రేడ్! గూడాల వెంకటరమణ. కామ్రేడ్! ఊటాల వెంకటేష్, బొలిశెట్టి గౌరీ శంకర్, బొక్కా నాని, బొమ్మి ఫణి కామిరెడ్డి చంద్రరావు, కాళ్ల భీమ రాజు,దుగ్గిరాలశ్రీనాగరాజు, మోకా శ్రీనివాసరావు, మట్టపర్తి నారాయణ, రాయుడు ప్రసాద్, గుత్తుల 1920 అక్టోబర్ 31న భారత శ్రామిక వర్గం హక్కుల పరిరక్షణ కోసం. వలసపాలనకు వ్యతిరేకంగా కార్మికులను సంఘటిత పరచి ముందుకు నడిపించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసీది అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి గూడాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : మొంథా తుఫాను వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం హుకుం పేట డి–బ్లాక్ వద్ద నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి ఆయన పాల్గొని నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ తుఫాను కారణంగా హుకుం పేట పరిధిలో 71 కుటుంబాలకు, సాటిలైట్ సిటీ పరిధిలో 5 కుటుంబాలకు కలిపి మొత్తం 76 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణ నాయక్, మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, సివిల్ సప్లైస్ ఏఎస్ఓ ఆంజనేయులు, సర్పంచ్ దుద్దుపూడి రమేష్, పెండ్యాల రామకృష్ణ, బొప్పన నానాజీ, బొప్పన శీను, గారపాటి నాగేశ్వరరావు, ఇరా శీను, కొల్లి దుర్గాప్రసాద్, చాముండ్రి నాని, తిరుపతి రాము, కటిక సాయి, కే. శ్రీను, ఇమ్మని శివ రామకృష్ణ, ఇళ్ల రమణ, సతీష్ పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

విశాలాంధ్ర - జగ్గంపేట : ఇటీవల తుఫాను వల్ల ఎవరికి ఇబ్బంది కాకుండ ఏపీ సీఎం చంద్రబాబు ముందస్తు చర్యగా తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రజలకు గాని రైతులకు గాని ప్రాణ నష్టం గాని ఇబ్బంది కలవలేదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణితో కలిసి కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగరాయనిపాలెం, రాజుపాలెం, ముక్కొల్లు గ్రామాలలో పర్యటించి మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించి వాలు కాలువ ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, తోట రవి, వీరం రెడ్డి కాశి బాబు, తోట గాంధీ, తూము కుమార్, చదరం చంటిబాబు, కుర్ల చిన్న బాబు, కాళ్ల వెంకటేష్, జ్యోతుల రాంబాబు, బోసుబ్బారావు పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు రక్తదానం

విశాలాంధ్ర - గండేపల్లి : పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పెద్దాపురం రోటరీ బ్లడ్ బ్యాంక్ వారు నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆదిత్య విశ్వవిద్యాల యానికి సంబంధించిన విద్యార్థులు పాల్గొని రక్తదానం చేసినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గండేపల్లి ఎస్ఐ శివ నాగు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ ఫోరెన్సిక్, బిజినెస్ స్కూల్ రంగాలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పి శివ కుమార్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ ఎన్ఎస్ఎస్ సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - రాజోలు : తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో రాజోలు మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం శానిటేషన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. బి సావరం గ్రామ పంచాయతీ పరిధిలో ముమ్మరంగా శానిటేషన్ పనులు చేపట్టినట్లు కార్యదర్శి కృష్ణ తెలిపారు. సర్పంచ్ కడియం రమాదేవి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు గ్రామాల్లో నిల్వ ఉన్న చెత్తను తొలగించి, మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు.

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

IP No. 17 / 2025

PETITIONERS:

1. Sri.Thota Venkanna Babu, S/o. Chandra Rao, Male, Hindu, Age 33 years, No avocation, D.No.6-77, Vegeswarapuram Village, Tallapudi Mandal, E.G.Dt., Cell No.9493992458.

And

RESPONDENTS:

1. Smt.Pragalapati Prasanthi, W/o. Sarath, Female, Hindu, Age 50 years, Yuvaraj Mall Road, Kovvur Muncipality and Mandal, E.G.Dt. Cell: 9666280336
2. Smt.Bandi Satyavathi, W/o.Srinivas. female, Hindu, Age 60 years, Ramalayam Street, Vadapalli Village, Kovvur Mandal, E.G.Dt. Cell : 9542396647
3. Sri. Tadala Prudvi, S/o.Babji, Male, Hindu, Age 28 years, DSP office Road, Kovvur Muncipality and Mandal, E.G.Dt.9340054750
4. Sri. Sunkara Ranga Rao, S/o.not known, Male, Hindu, Age 65 years, Opp. Rachaball Street, Kapavaram Village, Kovvur Mandal, E.G.Dt. Cell : 9000203999
5. Smt.Meda Sri Devi, W/o. Naraimha Murthy, Female, Hindu, Age 38 years, Opp. Cell Rachaball Street, Kapavaram Village, Kovvur Mandal, E.G.Dt. Cell : 7288055040
6. Sri.Toka Naga Satish, S/o. Veerabhadram, Male, Hindu, Age 24 years, Opp. Hospital, Dharmavaram Village, Kovvur Mandal, E.G.Dt. Cell : 9441687283
7. Sri.Polisetti Srinu, S/o. Veerabhadram, Male, Hindu, Age 55 years, Back side of BSNL Exchange, Vegeswarapuram Village, Tallapudi Mandal, E.G.Dt
8. Sri. Uppuluri Rama Krishna, S/o. Not known, Male, Hindu, 25 years, Opp. Govt. College Road, Vegeswarapuram village, Tallapudi Mandal, E.G.Dt. Cell : 9100216063
9. Sri Malabari Narasimha Murthy, S/o.Narasimha Murthy, Male, Hindu, Age 55 years, Rajaka Peta. Tallapudi, Tallapudi Mandal, E.G.Dt. Cell : 9542110826
10. Sri.Akula Krishna, S/o.Annavaram, Male, Hindu, Age 70 years, Old apartment, Tallapudi, Tallapudi Mandal, E.G.Dt. Cell No.9440686717
11. Sri.Dulla Posiyya, S/o. Satyanarayana, Male, Hindu, Age 35 years, Opp.Fish market street, Tallapudi, Tallapudi Mandal, E.G.Dt. Cell : 8374804448,
12. Sri.Maddu Naghu, S/o. Bhadram, Male, Hindu, Age 48 years, Cherukumelli Road, Kirana Shop, Chityala Village, Cell No.9666667729, Gopalapuram Mandal, E.G.Dt.
13. Sri. Kommireddi Yesu, S/o. Srinu, Male, Hindu, Age 25 years, Near Pedda Nuyya, Dondapudi Village, Gopalapuram Mandal, E.G.Dt. Cell No.
14. Sri.Maddu Bulliyya, S/o. Bhadram, Male, Hindu, age 35 years, Colony street, Dondapudi Village, Gopalapuram Mandal, E.G.Dt. Cell : 9014804146
15. Sri.Kadiyam Hari, S/o.Bhadram, Male, Hindu, 35 years, Opp.Ramalayam Street, Dondapudi Village, Gopalapuram Mandal, E.G.Dt.
16. Sri.Thota Pedda Haresh, S/o. Sree Rama Murthy, Male, Hindu, Age 38 years, Gangalamma peta, Dondapudi Village, Gopalapuram Mandal, E.G.Dt.
17. Smt.Irlapati Mounika, W/o. Sree Rama Murthy, Female, Hindu, Age 30 years, Near Krishna Rao quarters, Prakkilanka Village, Tallapudi Mandal, E.G.Dt. Cell : 99018060373
18. Gurrala Satti Babu, S/o.Posiyya, Male, Hindu, Age 40 years, Andhra Bank Street, Tallapudi Village and Mandal, E.G.Dt. Cell : 8367015955
19. Sri. Pechheti Ramu, C/o. Tulasi, Male, Hindu, Age 35 years, Opp. Ambedkar Statue Road, Tallapudi Village and Mandal, E.G.Dt. Cell : 787978798
20. Sri. Cherukuri Bangaru Babu, S/o. Venkateswara Rao, Male, Hindu, Age 40 years, Mandal, E.G.Dt. Cell Near Bank Satyanarayana, Tallapudi Village and Cell : 7093311223
21. Sri. Lova Raju, S/o.Not known, Male, Hindu, Age 40 years, Opp. Kanaka Durga Temple, Tallapudi Village and Mandal, E.G.Dt. Cell No.9989455746
22. Sri. Modalavasi Ravi, S/o. Narasimha Murthy, Male, Hindu, Age 38 years, Kalinga peta, Tallapudi Village and Mandal, E.G.Dt. Cell : 9494706220
23. Sri,Devisen Sridhar, S/o. Venkateswara rao, Male, Hindu, Age 60 years, Ramalayam Street, Tallapudi Village and Mandal, E.G.Dt. Cell : 8978877778
24. Sri. Mandiga Posiyya, S/o. Papa Rao, Male, Hindu, Age 65 years, Cement Shop, Near Srinivasa Reddy Iron Shop, Pydimetta Village, Tallapudi Mandal, E.G.Dt. Cell : 7730924406
25. Sri. Chenna Gopala Krishna, S/o.Ganga Raju, Male, Hindu, Age 60 years, Venu Gopala Swamy Temple street, Tallapudi Village and Mandal, E.G.Dt. Cell : 9550063953
26. Sri.Gurubelli Balakrishna, S/o. Ramudu, Male, Hindu, Age 60 years, Kalinga Peta, Tallapudi Village and Mandal, E.G.Dt. Cell : 9494163372
27. Sri. Majji Sriramulu, S/o. Appala Nayudu, Male, Hindu, Age 60 years, Opp. Water Tank Road, Annadevarapeta Village, Tallapudi Mandal, E.G.Dt. Cell : 7093311223
28. Sri. Akula Sainath, S/o.Appala Nayudu, Male, Hindu, Age 55 years, Opp.Durga temple, Annadevarapeta Village, Tallapudi Mandal, E.G.Dt. Cell : 9494706220
29. Sri.Kakulapati Srinu, S/o. Not known, Male, Hindu, age 60 years, Rajasekar reddy statue Street, Bhimolu Village Gopalapuram Mandal, Cell : 8309812424
30. Sri.Polisetti Chnadu, S/o. Satyanarayana, Male, Hindu, Age 38 years, Vegetable Market Street, Jangareddigudem Muncipality and Mandal, E.G.Dt. Cell : 9160222223
31. Smt.Alluri Devi, W/o. Rama Raju, Female, Hindu, Age 35 years, Saibaba Temple Street, Gajjaram Village, Tallapudi Mandal, E.G.Dt. Cell : 9032621155
32. Sri.Indugula Rama Krishna, S/o. Bhaskara Rao, Male, Hindu, Age 40 years, Verannababu gadde Street, Vegeswarapuram Village, Tallapudu Mandal, E.G.Dt. Cell : 9494621259
33. Sri.Sunkara Hari, S/o. Chinna Appa Rao, Male, Hindu, Age 40 years, opp. Govt College Road, Vegeswarapuram Village, Tallapudi mandal, E.G.Dt. Cell : 9100216063
34. Sri.Golla Krishna, S/o. Venkata Rao, Male, Hindu, Age BSNL Exchange, Vegeswarapuram Village, Tallapudi Mandal, E.G.Dt. Cell No.
35. Sri. Yerramsetti Sarath, S/o. Venkateswara Rao, Male, Hindu, Age 26 years, R/o OPP. Rambha Uravasi Theators, Rajamahendravaram, Cell : 9912127999
36. Siri Kakarla Kishore, No. Not known, Male, Hindu, Ape 60 years, C/o.Chennakesava Onton Market, OPP. Rambha Uravasi Theaters, Rajamahendravaram, E.G.Dt.
37. Sri. Yevireddi Uma, 8/0 Suresh, Male, Hindu, Age 32 years, OPP. Rambha Uravasi Theators, Rajamahendravaram, G.Dr Cell No.
38. Sri. L.K. Prasad, 8/0. Sridhar, Male, Hindu, Age 40 years, OPP. Rambha Unavasi Theators, Rajamahendravarain, E.G.DI, Cell No.9948253129

39, The Official Receiver, District Court Premises, Bluru, West Godavari District.

పై నెంబరు పిటీషనర్ తనను Insolvent గా declare చేయించమని కోరుతూ రెస్పాండెంట్లపై నెంబరు Insolvency Petition దాఖలుచేసినందున అందుపై ఎవ్వరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్నవారు ది. 7-11-2025న ఉదయం గం॥10-30ని॥లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వారి అభ్యంతరములు దాఖలు చేసుకొనవలెను. లేని ఎడల పరోక్షమందు తీర్మానించమగునని ఇందుమూలముగా యావన్మందికీ తెలియపరచడమైనది.

DUNNA SUNIL KUMAR, B.A.,LLB.,
ADVOCATE, PASIVEDALA
(W) Kovvur (M), East Godavari Dist Cell: 9405085019

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : రామచంద్రాపురం మున్సిపల్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ పతాకాన్ని రామచంద్రాపురం ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కెవిఆర్‌కె రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉండవిల్లి గోపాలరావు, ఏఐటియుసి నాయకులు పి.రాము, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.సత్యనారాయణ, జి.రాజు మాట్లాడుతూ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 1920 సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన బొంబాయి నగరంలో స్వాతంత్ర్య సమరయోధుడు లాలాలజపతిరాయ్ అధ్యక్షతన ఏర్పడిందన్నారు. కార్మికులందరూ ఏకమై మోసపూరితమైన చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. లేకపోతే కార్మిక వర్గం బానిసలుగా మారే పరిస్థితిలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మీసాల గోపి, అమల దాసు, మాచర్ల రావ్, సింగంపల్లి అనిల్, గాడ కొండయ్య, వడ్డాది రవి, ఎన్‌వివి సత్యనారాయణ, నిమ్మకాయల అప్పారావు, నూకరాజు, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, సత్తిబాబు, బీర్ ఫ్యాక్టరీ వర్కర్స్

యూనియన్ నాయకులు బి.నాగేశ్వరరావు, సత్యనారాయణ, మరియు మహిళా నాయకురాలు ముత్యాల సుజాత, వైరా నాగమణి మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, కార్మికులకు విప్లవ అభినందనలు చెబుతూ ఏఐటియసి పట్టణ కార్యదర్శి జి రాజు వందన సమర్పణ చేశారు.

4న మినీ జాబ్‌మేళా

విశాలాంధ్ర - అమలాపురం :

జాబ్ మేళాల ద్వారా ఐటీ రంగంలో అవకాశాలను అన్వేషించే యువతకు నిర్దేశిత సమయంలో తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వికాస ఆధ్వర్యంలో ఐటీ కంపెనీల సహకారంతో మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 4వ తేదీ మంగళవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణం లోని వికాస కార్యాలయంలో మినీ జాబ్ మేళా నిర్వహిస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు.

అమరజీవుల త్యాగాలు వెలకట్టలేనివి

- డీఎస్పీ శ్రీహరిరాజు

విశాలాంధ్ర - పెద్దాపురం : సమాజంలో అమర జీవుల త్యాగాలు ఎనలేనివని పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజు అన్నారు. అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మున్సిపల్ సెంటర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సంస్మరణ సభకు డిఎస్పీ శ్రీహరిరాజు, సీఐ విజయ శేఖర్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మౌనిక అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర కీలకమైనదని, సమాజం కోసం అమరజీవుల త్యాగాలు వెలకట్టలేనిదన్నారు. సమాజ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు జోహార్లు అన్నారు. అనంతరం మున్సిపల్ సెంటర్, మెయిన్ రోడ్డు, వేముల వారి సెంటర్, వెంకటేశ్వర స్వామి గుడి వీధి, ధర్గా సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక రోటరీ క్లబ్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఆయా సచివాయాల మహిళా పోలీసులు, ఆటో యూనియన్ వర్కర్లు, ఆయా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఐడియల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా 'జాతీయ సమైక్యతా దినోత్సవం'

విశాలాంధ్ర - కాకినాడ : ఇంద్రపాలెం, సామర్లకోట రోడ్, ఐడియల్ డిగ్రీ కళాశాల "జాతీయ సేవా పథకం" ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపాల్ డాక్టర్ టీ సత్య నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధునిగానే కాకుండా స్వాతంత్రానంతరం సంస్థానాలు విలీనం కావడానికి గట్టి ప్రయత్నం చేసి సఫలుడైన మహనీయుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు. డాక్టర్ టీ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా వైఆర్ఎల్ చౌదరి మాట్లాడుతూ లక్ష్య సాధనకు విద్యార్థులు ఉక్కు మనిషిని ఆదర్శంగా తీసుకొని ఉక్కు సంకల్పంతో లక్ష్యాలు సాధించాలని అన్నారు. అనంతరం డాక్టర్ స్వామీజీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి స్టీవెన్ రాజ్, వి నాగేశ్వరావు, డి విశ్వనాథ రాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - మామిడికుదురు :

విద్యార్థులను గ్రామీణ జీవితానికి పరిచయం చేయడానికి, తద్వారా దేశ పురోభివృద్ధికి, అభ్యున్నతికి చిహ్నంగా ఉంటుందని దీప్తి విద్యా సంస్థలు కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ అన్నారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వారోత్సవాలు శుక్రవారం నుండి కొమరాడ, మాకనపాలెం గ్రామాల్లో ప్రారంభించారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటూ, పలు అంశాలపై ప్రజలకి అవగాహన కల్పిస్తామని ప్రోగ్రాం ఆఫీసర్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు వలవల సత్యవేణి, సత్యమూర్తి, మద్దాల బాబురావు, సెక్రటరీలు నాగమణి, సురేష్, వీఆర్వోలు, దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోకా రంగారావు, అధ్యాపకులు అడబాల ఈశ్వరరావు, పొన్నమండ సుబ్బారావు, వాసంశెట్టి నాగరాజు, వీరా కొండలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం ఆదేశాల మేరకే బియ్యం పంపిణీ

- ప్రభుత్వ విప్ దాట్ల

విశాలాంధ్ర - కాట్రేనికోన : తుఫాన్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీకి ఆదేశించారని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. శుక్రవారం ఉదయం మండల పరిధిలో పల్లం తీర గ్రామంలో తుఫాన్ బాధితులకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గోవింద రాజులు, జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఎస్ఓ అడపా ఉదయ్ భాస్కర్, తహసిల్దార్ రవి కిరణ్, ఎంపీడీవో ఎస్ వెంకట చలం, ఏంఎస్ఓ బి ప్రసన్న జ్యోతి, మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు, ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఓగూరి బాగ్యశ్రీ, డిసి చైర్మన్ ఆకాశం శ్రీనివాస్, కూటమి నాయకులు దండుప్రోలు సత్యం, పిఎస్‌యన్ రాజు, బీమాల సూరిబాబు, నూకల దుర్గ బాబు, బాలయోగి, ఆర్ఐ విశ్వనాథ్, బొమ్మిడి లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల ఈ-కేవైసీ వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పెదపూడి :

మండలంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఈకేవైసీ నమోదు వేగవంతం చేయాలని ఎంపీడీఓ కొవ్వూరి నరేంద్రరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్లుకు ఉపాధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 23వేల జాబ్కార్డులు ఉండగా వారిలో సుమారు 68 శాతం మేర ఈకేవైసీ పూర్తి చేశారన్నారు. మిగిలిన 32శాతం వేగంగా పూర్తి చేయాలన్నారు. అలాగే కొత్త ఉపాధి పనులు గుర్తింపు గ్రామ సభలు త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సత్యనారాయణ ఈసీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం పిలుపు మేరకు ఇన్ సర్వీసులోని ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రాయాలనే నిబంధనను తొలగించాలని, సదరు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రామ్మోహన్ రావుకి, కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్‌కి కాకినాడ జిల్లాఫ్యాప్టో పక్షాన మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ కుసుమంచి కాశీ విశ్వనాథ్, సెక్రటరీ జనరల్ జుం సూరిబాబు, ఫైనాన్స్ సెక్రటరీ బొజ్జా శరత్, జిల్లా అధ్యక్షులు మోర్త శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, రాజబాబు, పి.రామకృష్ణ, బి మహేష్, మహమ్మద్ క్వాజా శిస్టి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో విషపూరిత జలాల అరికట్టాలి

విశాలాంధ్ర - సామర్లకోట : గోదావరి కాలువలో పలు పరిశ్రమలకు చెందిన విషపూరిత మైన వ్యర్థజాలాలు కలుస్తున్న కారణంగా వాటిని తాగుతున్న పశుపక్షాదులు చనిపోతున్నాయని, పంటలకు వాడడం వలన పంటలు పలు రకాల వ్యాధులకు గురవుతున్నాయని ఇలాంటి విషపూరిత జలాలు గోదావరి కాలువలో కలవకుండా చర్యలు తీసుకోవాలంటూ సామర్లకోట రైతు సంఘం నాయకులు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం సామర్లకోట పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కంటే జగదీష్ మోహన్ (బాబు) ఆధ్వర్యంలో సామర్లకోటకు చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ సామర్లకోట గోదావరి కాలువలో ఎగువ ప్రాంతానికి చెందిన పలు పరిశ్రమల నుంచి విషపూరితమైన వ్యక్తువిషపూరితమైన వ్యర్థ జలాలు కొద్ది నెలలుగా కలుస్తున్నట్టు చెప్పారు. విపరీతమైన దుర్గంధం పుడుతూ ఈ జలాల ఉన్నందున ఈ పరిస్థితిని అరికట్టాలని ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సొసైటీ అధ్యక్షులు పైని శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ పైని శివనామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ (చిన్ని), బాపినీడు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రారెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కరప : నాలుగో తరగతి ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చిత్తూరు జిల్లా వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న కమిషనర్ రవీంద్రారెడ్డిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఆంధ్రప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల కాకినాడ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు సవరపు చిన పాపారావు, కండవల్లి లోవరాజు ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లాలో నాలుగవ తరగతి ఉద్యోగులుగా పనిచేస్తున్న లవ్ కుమార్, భరత్ తలపై కులం పేరుతో దూషించడం అవమానవీయ చర్యని ఇటువంటి వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

తుఫాన్ బాధితులకు ఎమ్మెల్యే ఆదరణ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యల్లో భాగంగా కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పునరా వాస కేంద్రాల్లో తుఫాన్ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన 536 కుటుంబాలకు రూ.3 వేల చొప్పున నగదు, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. తుఫాన్ ప్రభావం తగ్గించడంలో అధికారులు, సిబ్బంది చూపిన కృషి ప్రశంసనీయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి శ్రీకర్, వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆకుల రామకృష్ణ, జి సూర్యనారాయణ రెడ్డి బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు. బాధితుల పట్ల సానుభూతితో పనిచేసిన అధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. తదుపరి ఆయన ఊబలంక గ్రామానికి వెళ్లి తుఫాన్ కారణంగా వేటకు దూరమైన 270 మత్స్యకార కుటుంబాలకు ఉచిత నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు.

నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసేవరకు పోరాటం

- చంద్రబాబు పనిగంటల పెంపు నిర్ణయం వెనక్కు తీసుకో
- కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి
- సీపీఐ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు
- ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాజమండ్రి: బ్రిటీష్ పాలనలోనే కార్మిక హక్కుల కోసం, చట్టాలు కోసం పోరాడిన ఏఐటీయూసీ అన్ని హక్కులు సాధించిందని, కానీ నేడు మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకు వచ్చి కార్మికులకు ద్రోహం చేస్తుందని అవి రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు,సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు నిచ్చారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని రాజమండ్రిలో జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నాలుగు చోట్ల, మునిసిపల్ వర్కర్స్ యూనియన్, పేపర్ మిల్, గోల్డ్ స్పాట్, తదితర ప్రాంతాలలో జెండాలను మధు ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె.రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందన్నారు. నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలతో ఏఐటీయూసీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారని, కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని కార్మిక లోకం ఐక్యంగా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సప్ప రమణ, నల్ల రామారావు, రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరరావు, పి. దేముడు బాబు, రెడ్డి వెంకటరావు సత్యనారాయణ, రాజు హరినాథ్ వేణు, డి. దుర్గమ్మ, గిరి, కాకి శారద తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిజిహెచ్‌లో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటియుసి 106వ ఆవిర్భావ వేడుకలు బ్రాంచి అధ్యక్షులు కట్టిమేను మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏపీ మెడికల్ ఎంప్లా యిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కిర్ల కృష్ణారావు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుడ్డిగ స్వామి బాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, నగర కార్యదర్శి టి.అన్నవరం హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రభుత్వాలు మొండిగా ముందుకు వెళ్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రత్యేక లక్ష్యంగా పెట్టుకున్న ప్రైవేటీకరణ చేయడం ద్వారా కార్పొరేట్ సెక్టార్‌కు ధారాదత్తం చేసే పరిస్థితికి ఈ ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయని అన్నారు. బి. స్వామిబాబు, తోకల ప్రసాదులు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒట్టిప్రోలు ప్రసన్నకుమార్, జీ డేవిడ్ రాజ్, రాజా బాబు, ఎ. పద్మావతి, ఎస్. రాజబాబు, వి. సత్యనారాయణ, ఎస్కే ఆలీషా, కె. పండు, బి.జోగారావు, కె.లక్ష్మీనారాయణ, చక్రధర్‌యాదవ్, జిలాని, భాష, సుకుమార్, సత్యనారాయణ, అశ్రిత, మంగతాయారు, అనురాధ, సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కెవి రామయ్య, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, కార్మిక సమస్యలపై నిరంతర పోరాటాలు

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: ఉద్యోగ,కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని, ఏఐటీయూసీకి ఎల్లప్పుడూ సీపీఐ అండగా ఉంటుందని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా స్థానిక అల్లూరి సీతారామరాజు (ఆశ్రమం) మెడికల్ కళాశాల, హాస్పిటల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన్నవ కృష్ణ చైతన్య ఏఐటీయుసి స్థూపాన్ని ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు, ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ఉన్న విమానయాన, ఉక్కు ఫ్యాక్టరీలు, బ్యాంకులు, బొగ్గు గనులు, వైద్య రంగాలు ఉన్నాయని వీటిలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మిక సంఘాల సమస్యల కోసం ఏఐటీయూసీ అనేక పోరాటాలు చేసి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. యూనియన్ అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఏఐటీయూసీ స్థాపించిన నాటి నుండి ఈనాటి వరకు కార్మిక వర్గం తరపున పోరాటాలు చేస్తూ రాయితీలు సంపాదిస్తూనే ఉందని భవి ష్యత్తులో కూడా కార్మికుల సమ స్యల పరిష్కారానికి నిరంతరం ఏఐటీయూసీ పనిచేస్తుందన్నారు. యూనియన్ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆశ్రమ ఉద్యోగులకు అండగా ఉండి ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు ఎన్నో కల్పిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆది నరేష్, రామకృష్ణ, సతీష్, అజయ్, ఆర్.శ్రీనివాస్, జామాయమ్మ, బి. వెంకటరమణ, డేవిడ్ నాయకత్వం వహించారు.

కార్మికుల పనిగంటలు తగ్గించాలి

విశాలాంధ్ర -నూజివీడు టౌన్: ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పెద్దగాంధీ బొమ్మ సెంటర్లో ఏఐటీయూసీ పతాకాన్ని ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామా రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామా రావు మాట్లాడుతూ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ దేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం 1920 అక్టోబర్31న దేశ వాణిజ్య రాజధాని ముంబాయి నగరంలో పురుడు పోసుకున్నదన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని అందరికన్నా ముందే నినదించిన సంఘం ఏఐటీయూసీ అన్నారు. నేడు కార్మికులు అనుభవిస్తున్న సౌకర్యాలు, అమల్లో ఉన్న చట్టాలను సాధించినది ఏఐటీయూసీ అన్నారు.నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కుల పై మునుపెన్నడూ లేని విధంగా దాడులు నిర్వహిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ, హెచ్.పీ గ్యాస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కే. వేణుగోపాలరావు, ముఠా యూనియన్ నాయకులు ఎం రాంబాబు, నాగేశ్వరరావు, ప్రసాద్, శ్రీరాములు, అవతారం, కన్నం నాయుడు, సివిల్ సప్లై యూనియన్ నాయకులు క్రాంతి, రాంబాబు, జి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు .

వ్యాపారవేత్తలకు ప్రోత్సాహం అవసరం

ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వెలుగు (డిఆర్‌డిఏ) కార్యాలయంలో శుక్రవారం చిన్నతరహా, కుటీర పరిశ్రమలు నిర్వహిస్తున్న వ్యాపారవేత్తల కోసం జిల్లా నోడల్ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ సాయి జయచంద్ర గాంధీ ఆధ్వర్యంలో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ యువత వ్యాపారరంగంలో ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, బ్యాంకులు అందించే రుణాలు సద్వినియోగం చేసుకుంటే స్వయం ఉపాధితో పాటు ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చు అన్నారు. జిల్లా నోడల్ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ సాయి జయచంద్ర గాంధీ మాట్లాడుతూ,"చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది అన్నారు. మహిళా సంఘాలు, స్వయం సహాయక గ్రూపులు, వ్యాపారవేత్తలు ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. . ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వ్యాపార అభివృద్ధికి సంబంధించిన పథకాలపై వ్యాపారవేత్తలకు అవగాహన కల్పించారు. పిఎంఇజిపి, పిఎంఎఫ్‌వై, నాబార్డ్, వెలుగు వంటి పథకాల క్రింద అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థాన ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, నీటి సంఘ అధ్యక్షులు కరుటూరి నరసింహారావు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వర్మ, పిఎంఇజిపి-పిఎంఎఫ్‌వై జోనల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ స్వామినాయుడు, ఆర్డీవో పి. శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తాం -మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : భారీ వర్షాలు, మొంథా తుఫానుకు నియోజక వర్గంలో దెబ్బతిన్న రోడ్లను ప్రభుత్వ సహకారంతో తిరిగి బాగు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మొంథా తుఫాన్ ధాటికి దెబ్బతిన్న కానూరు-ఉనులుమర్రు రోడ్డును మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పాడైన కానూరు-ఉనులుమర్రు సిమెంట్ రోడ్డును రూ.3 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి అనుమతి పొందడంతో పాటు నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. రోడ్డు వేసిన ప్రతిసారి దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ దఫా సిమెంట్ రోడ్డు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని విజ్ఞప్తి చేశామన్నారు. అందుకు ఆయన అంగీకరించారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మరో రెండు రోజుల్లో పనులు మొదలు పెట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రూ. 3.24 కోట్లతో చివటం, ఉండ్రాజవరం, తాడిపర్రు గ్రామాలను కలుపుతూ వడ్లూరు- తీపర్రు రోడ్డు మంజూరు చేయించినట్టు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఇప్పటికే సంబంధిత రోడ్డుకు శంకుస్థాపన చేశామని, పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కాల్దారి రోడ్డుకు రూ.60 లక్షలు మంజూరు చేయించామన్నారు. ఇప్పటికే ఇరువైపులా సిమెంట్ తో కూడిన అప్రోచ్ రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి అని వివరించారు. రూ.4.20 కోట్లతో దమ్మెన్ను, మోర్త, ఉండ్రాజవరంలను కలుపుతూ కానూరు-లంకలకోడేరుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇటీవల సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి రూ. 8.30 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు అనుమతులు తీసుకొచ్చామని మంత్రి దుర్గేష్ అన్నారు. అందులో భాగంగా రూ.4.15 కోట్లతో ఖండవల్లి- ముక్కామల రోడ్డు, రూ.4.15 కోట్లతో దువ్వ- తీతలి, మునిపల్లి రోడ్డును నిర్మించనున్నామన్నారు. పెండ్యాలలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నివేదిక పరిశీలించిన అనంతరం రాబోయే రోజుల్లో సానుకూల నిర్ణయం వచ్చే అవకాశముందన్నారు. ఈ క్రమంలో ఎర్రకాలువ ఉప్పొంగినా, తుఫాన్, భారీ వర్షాలు, వరదలు వచ్చినా నిడదవోలు నియోజకవర్గం సురక్షితంగా ఉండేలా చర్యలు చేపట్టనున్నారు.

ఎంపీ మహేష్ నార్వే పర్యటన

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : లింగ సమానత్వం, మహిళా సాధికారతపై ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నార్వేలో ఈ నెల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఎంపీల బృందం పర్యటించనున్నారు. ఈ బృందంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సైతం ఉండడం గమనార్హం. వారం రోజుల పాటు నార్వేలోని వివిధ కార్యక్ర మాల్లో పాల్గొని లింగ సమానత్వం, మహిళా సాధికారతపై అధ్యయనం చేసి వాటిని కేంద్ర ప్రభుత్వం ద్వారా భారత దేశంలో అమలు చేసేందుకు ఈ పర్యటన ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో భాగంగానే నార్వే ప్రభుత్వ సహకారంతో, ఆ దేశ రాజధాని ఓస్లోలో నవంబర్ 2 నుంచి 8 వరకు జరగబోయే సదస్సుతో పాటు నార్వే ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ఎంపీ పుట్టా మహేష్ హాజరవుతున్నారు.